## క్లుప్తంగా

### నేటి నుంచి సోయా కొనుగోళ్లు నిలిపివేత

నేరడిగొండ: నేరడిగొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న సోయాబీన్ నిల్వలు పేరుకుపోయినందున ఈనెల 15 నుంచి 17 వరకు తాత్కాలికంగా కొనుగోళ్లను నిలిపివేయనున్నట్లు సెంటర్ ఇన్‌చార్జి బారే నాగభూషన్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈనెల 18 నుంచి కొనుగోళ్లు ప్రారంభమౌతాయన్నారు. రైతులు గమనించి సహకరించాలని కోరారు.

### నేడు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆదిలాబాద్: కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం శ్రీరమాసత్యనారాయణ స్వామి దేవాలయం (మంగమఠం)లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పెండ్యాల వామన్ రావు, అర్చకులు వైభవ్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వ్రత పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 1 గంటలకు ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. సంప్రదాయ దుస్తుల్లో మాత్రమే వ్రతంలో పాల్గొనాలని, వ్రత పూజలో పాల్గొనే భక్తులు ముందుగానే బుకింగ్ చేసుకోవాలన్నారు.

### మహాసభ విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇచ్చోడ: ఉట్నూర్‌లో ఈనెల 20న నిర్వహించనున్న తుడుందెబ్బ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కొడప నగేశ్, జిల్లా కన్వీనర్ పుర్కా బాపురావులు కోరారు. గురువారం ఇచ్చోడలో నాయకులతో కలిసి మాట్లాడారు. సభకు తుడుందెబ్బ కమిటీలు, అనుబంధ సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు. సమావేశంలో మేడిగూడ రాయిసెంటర్ సార్‌మేడి కుమ్ర శంభు, బోథ్ డివిజన్ అధ్యక్షుడు ఆత్రం మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

### నాగోబాను సందర్శించిన విద్యార్థులు



నాగోబాను సన్నిధిలో విద్యార్థినులు

బోథ్: మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థినులు తెలంగాణ దర్శినిలో భాగంగా గురువారం ఇంద్రవెల్లి మండలంలోని నాగోబా ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాగోబా ఆలయ విశిష్టతను తెలుసుకున్నారు. ప్రతీ సంవత్సరం జరిగే జాతర విశేషాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మానస, సృజన, శ్రావ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రణాళికతో చదివితేనే విజయం

ఆదిలాబాద్: ప్రణాళికతో చదివితేనే విజయం సాధ్యమని ఆదిలాబాద్ ప్రభుత్వం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అతీఖ్ బేగం అన్నారు. జిల్లా కేంద్రంలోని సెంట్రల్ లైబ్రరీలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం ప్రారంభించారు. గ్రంథాలయం అనేది సమాజానికి హృదయం లాంటిదని, విద్యకు వెన్నెముకలాగా ఉంటూ దాన్ని నిలబెట్టడంలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లైబ్రరీయన్ శ్రీనివాస్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఘు, లెక్చరర్ స్వప్న, అసిస్టెంట్ ప్రొఫెసర్ కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

### 'దళారులను నమ్మి మోసపోవద్దు'

నార్నూర్: పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎన్ఆర్ఎస్ఆర్ రైతు సంఘం చైర్మన్ మాడవి నాగోరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. క్వింటాల్ పత్తికి రూ. 7521 ధరను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఎస్ఆర్ రైతు సంఘం వైస్ చైర్మన్ పెందూర్ మానిక్‌రావు, సీఈవో మాధవ్‌రావు, డైరెక్టర్ నీలేష్, మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్, జ్ఞానోబా పుష్కర్, పీఏసీఎస్ డైరెక్టర్ దుర్గే కాంతరావు, తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూర్‌రూరల్: ఎంపీయూపీఎస్ పాఠశాలలో..

# ఘనంగా బాలల దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా బాలల దినోత్సవాన్ని గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులే టీచర్లుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. పలు పాఠశాలలో విద్యార్థులు చేసిన నృత్యం ఆకట్టుకుంది. జైనథ్ మండలంలోని పిప్పర్‌వాడ ఉన్నత పాఠశాలలో డీఈవో పాల్గొని మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.

– సాక్షి, నెట్‌వర్క్



తాంసి: ఉపాధ్యాయులుగా విద్యార్థులు



నార్నూర్: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



నేరడిగొండ: వడూర్ పాఠశాలలో



ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): మాట్లాడుతున్న డీఈవో ప్రణీత



బోథ్: నృత్యం చేస్తున్న విద్యార్థినులు




ఆదిలాబాద్‌టౌన్: మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య

# కొనుగోలు కేంద్రాల్లోనే పంట అమ్ముకోవాలి

• ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఉట్నూర్‌రూరల్: రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దే అమ్ముకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండలంలోని కొత్తగూడ, దంతన్‌పల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకే అమ్మాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకు రూ. 500 బోనస్ ఇస్తుందన్నారు. నాయకులు ఖయ్యూం, ఇక్బాల్, ఇర్ఫాన్, మర్సుకోల తిరుపతి, కలీం పాషా, అధికారులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు



లైబ్రరీరూంను ప్రారంభిస్తున్న జీసీడీవో మెస్రం ఛాయ

ఇచ్చోడ: చదువుతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందని జీసీడీవో మెస్రం ఛాయ అన్నారు. గురువారం మేడిగూడ ఆశ్రమ పాఠశాలలో లైబ్రరీ రూం ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను సెలవుల పేరుతో ఇంటికి తీసుకెళ్లవద్దన్నారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వే డీఆర్ యూసీసీ సభ్యుడిగా రఘుపతి

ఆదిలాబాద్: ఆదిలాబాద్ మున్సిపల్ దుర్గానగర్ వార్డ్ కౌన్సిలర్ ఉష్కమ్ రఘుపతి రైల్వే డీఆర్ యూసీసీ సభ్యుడిగా నియామకమయ్యారు. నాందేడ్ డివిజన్ పరిధిలో ఆయన రెండు సంవత్సరాల పాటు సభ్యుడిగా వ్యవహరించనున్నారు. ఆగస్టు 15, 2026 వరకు రఘుపతి సభ్యునిగా వ్యవహరిస్తారని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్– నాందేడ్ సెక్రటరీ విజయ్ కృష్ణ తెలిపారు. తనను సభ్యుడిగా నియమించడంపై ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి



సూచనలు చేస్తున్న సీఐ భీమేష్

నేరడిగొండ: హోటళ్లు, దాబాలు, టిఫిన్ సెంటర్లలో భోజన ప్రియులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఇచ్చోడ సీఐ భీమేష్ అన్నారు. గురువారం నేరడిగొండ ఎస్సై శ్రీకాంత్‌తో కలిసి మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, దాబాలు, స్వీట్ షాపులు, బేకర్లు, ఫాస్ట్‌ఫుడ్, చికెన్, మటన్ షాపుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఆహార కల్తీ, అభద్రత, ముడిసరుకు నిల్వల గురించి వివరించారు. ఇటీవల కాలంలో కల్తీ ఆహారం తిని మృతిచెందిన సంఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఎప్పటికప్పుడు నాణ్యత, శుభ్రమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాలని సూచించారు. సమావేశంలో హోటళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎన్ఎస్ఎస్ పీవో స్వామి

నేరడిగొండ: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎన్ఎస్ఎస్ పీవో స్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరోగ్య కళాశాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతీ కళాశాలలో ఉదయం ప్రార్థన సమయంలో 15 నిమిషాలు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బాల్య జీవితాన్ని ఆనందంగా గడపాలని, యుక్త వయస్సులో చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నెహ్రూకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు


కైలాస్‌నగర్: భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కిసాన్ కాంగ్రెస్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు గిమ్మ సంతోష్ అన్నారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు నెహ్రూ విగ్రహానికి గురువారం నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ధరంపురి చంద్రశేఖర్, బొమ్మకంటి రమేశ్, అట్ల గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం మండలంలోని దంతన్‌పల్లి గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో నెహ్రూ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఖయ్యూం, ఎక్బాల్, చంద్రయ్య, ముబీన్ పాల్గొన్నారు.


# గ్రూప్–4 ఉద్యోగాలకు ఎంపిక




ప్రీతి




ప్రశాంత్ మ్యనవర్




బాలాజీ



నల్ల రాంరెడ్డి



ప్రశాంత్



ఉదయ్ కిరణ్‌రెడ్డి



మధునిక



శ్రీకాంత్



ఉదయ్‌కుమార్

ఆదిలాబాద్‌టౌన్/బోథ్/బజార్‌హత్నూర్: ఇంద్రవెల్లి మండలంలోని ఏమాయికుంట గ్రామానికి చెందిన శ్యామ్‌రావు రేఖ దంపతుల కుమార్తె ప్రీతి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైంది. జిల్లా కేంద్రంలోని మహాలక్ష్మివాడకు చెందిన ప్రశాంత్ మ్యనవర్ జూనియర్ అసిస్టెంట్‌గా కొలువు సాధించాడు. నార్నూర్ మండలంలోని సీతాగూడ గ్రామానికి చెందిన గాయికాంబ్లే బాలాజీ వార్డ్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించాడు. బోథ్ మండలానికి చెందిన పలువురు గ్రూప్–4 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మండల కేంద్రానికి చెందిన అల్లకొండ శ్రావణి (వార్డ్ ఆఫీసర్), పొచ్చెర గ్రామానికి చెందిన నల్ల రామ్ రెడ్డి (వార్డ్ ఆఫీసర్), సొనాల గ్రామానికి చెందిన కోతల్కార్ ప్రశాంత్‌లు (జూనియర్ సెక్రటరీ), ఉదయ్ కిరణ్ రెడ్డి(వార్డ్ ఆఫీసర్), కొట్టల వికాస్ రెడ్డి(రెవెన్యూ) ఉద్యోగాలు సాధించారు. బజార్‌హత్నూర్ గ్రామానికి చెందిన తురాటీ మధునిక జూనియర్ అసిస్టెంట్, బిట్లింగు శ్రీకాంత్ రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్, బిట్లింగ్ ఉదయ్ కుమార్ ట్రెజరీ శాఖలో ఉద్యోగం సాధించారు.

### సర్వేపై అపోహలు వద్దు

బోథ్: కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని బోథ్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. సామాజిక, రాజకీయ విప్లవానికి గణన దోహదపడుతుందన్నారు. సర్వేపై అపోహలు పెట్టుకోవద్దన్నారు. సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు.

# ప్రారంభమైన 'సహకార' వారోత్సవాలు



బోథ్: జెండా ఎగురవేస్తున్న చైర్మన్ ప్రశాంత్



ఇచ్చోడ: జెండా ఎగురవేస్తున్న చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి

ఆదిలాబాద్‌టౌన్: సహకార సంఘాల ద్వారా రైతులతో రుణాలు అందిస్తూ నాణ్యమైన సేవలు అందిస్తున్నామని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. గురువారం నుంచి ఈనెల 20 వరకు సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు డీసీసీబీ బ్యాంక్‌లో సహకార జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఈవో శ్రీధర్ రెడ్డి, డీజీఎం భాస్కర్‌రెడ్డి, ఏజీఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: రైతుల అభివృద్ధికి సహకార సంఘం కృషి చేస్తోందని పీఏసీఎస్ చైర్మన్ మారుతి డొంగ్రె అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ముందుగా నెహ్రూ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో ధరంసింగ్, సంఘం వైస్ చైర్మన్ కుమ్ర కేశవ్‌రావ్, డైరెక్టర్లు నిద్యాన్‌సింగ్, మధుకర్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ మేకల వెంకన్న యాదవ్ గురువారం జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో డైరెక్టర్లు చట్ల వినిల్, అల్లం రాజు, సత్యనారాయణ, సీఈవో నారాయణగౌడ్, చట్ల ఉత్తం, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో 71వ మహాజన వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ జెండా ఆవిష్కరించారు. ప్రాథమిక సహకార సంఘంతో రైతుల లబ్ధి చేకూరుతుందన్నారు.

ఇచ్చోడ: రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం జెండా ఆవిష్కరించి మాట్లాడారు. రైతుల కోసం సహకార సంఘం ద్వారా ఎరువులు అందజేయడం జరుగుతుందన్నారు. సహకార సంఘం సీఈవో రాథోడ్ ఈశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

### బడుల బలోపేతానికి కృషి అభినందనీయం

ఆదిలాబాద్‌టౌన్: సర్కారు బడుల బలో పేతం కోసం దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని ఆదిలాబాద్‌అర్బన్ ఎంఈవో సోమయ్య అన్నారు. గురువారం పట్టణంలోని బ్రాహ్మణవాడ పాఠశాలకు శ్రీ నిలోమా అడనేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో ప్యూరిఫైడ్ ఆ ర్వో, కూలింగ్ ఫ్రిజ్‌ను అందజేశారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు లచ్చయ్య, సభ్యులు అంకిత్, గీతేష్, ప్రధానోపాధ్యాయుడు స్వామి, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

### క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

ఆదిలాబాద్(జైనథ్): క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని పాయల్ శంకర్ ఫౌండేషన్ చైర్మన్ పాయల్ శరత్ అన్నారు. జైనథ్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. విజేతగా నిలిచిన జట్టుకు రూ. 30 వేల నగదు అందజేశారు.

### ఎమ్మెల్యే సహకారంతోనే అభివృద్ధి

బోథ్: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మాజీ సర్పంచ్ చెట్లపెల్లి సదానందం అన్నారు. గ్రామంలో పీహెచ్‌సీ రామాలయం వద్ద, రాజన్నపల్లెలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో లక్ష్మి, రామాయి శంకర్, పాముల సంతోష్, జీవన్, మునేశ్వర్ సోమన్న పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్య పాఠాలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

బోథ్: ఇక నుంచి పాఠశాలల్లో విద్యాబోధనతో పాటు ఆరోగ్య పాఠాలు నేర్పించనున్నారు. కలెక్టర్ రాజార్షి షా రూపొందించిన ఆరోగ్య పాఠశాలను మండలంలోని సొనాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా వైద్యాధికారి రాథోడ్ నరేందర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి, ఉట్నూర్ ఏసీడీపీవో మిల్కా ప్రారంభించారు. ప్రతీరోజు 15 నిమిషాల పాటు విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పొగాకు నియంత్రణ అధికారి శ్రీకాంత్, విద్యా ప్లానింగ్ అధికారి నారాయణ, ఎంఈవో కుమ్మరి పోశెట్టి, వైద్యాధికారి నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరోగ్య కళాశాల కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వల్ల వచ్చే పర్యావసానాల గురించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ వల్ల వచ్చే నష్టాలను ప్రిన్సిపాల్ ధన్‌రాజ్ విద్యార్థులకు వివరించారు.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో గురువారం ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, సునీల్, భూమన్న, ఉపాధ్యాయులు ప్రదీప్, జ్ఞానేశ్వర్, అశోక్, భీమేష్, గంగాధర్, ఉమేష్, నరేశ్, రాజేశ్వర్, సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### పరామర్శ

ఆదిలాబాద్(జైనథ్): ఇటీవల మృతి చెందిన మండలానికి చెందిన దుమాల శివన్న కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబసభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందించారు.

### ఉపాధ్యాయురాలికి సన్మానం

తాంసి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కవితను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం పాఠశాలలో శాలువాతో సన్మానించారు. గురువారం మండల కేంద్రానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. వివిధ రకాల విజ్ఞానపు బొమ్మలను వేసి పాఠశాలను రంగుల నిలయంగా మార్చింది. కవిత కృషిని అభినందించి సత్కరించారు.

### చదువుతోనే గుర్తింపు

ఆదిలాబాద్‌టౌన్: చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని సామాజిక కార్యకర్త మౌనిష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. చలి నుంచి రక్షణ పొందేందుకు విద్యార్థులకు స్వెటర్లు అందజేశారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు శ్రీ కాంత్ గౌడ్, సుజాత్ ఖాన్, పాఠశాల ప్రత్యేకాధికారి ప్రశాంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు స్వామి పాల్గొన్నారు.

### విద్యార్థులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

నేరడిగొండ: మండలంలోని బుగ్గారం(బి) గిరిజన వెల్ఫేర్ రెసిడెన్షియల్, జూనియర్ బాలికల కళాశాల, హాస్టళ్లలో నేరడిగొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్ఈవో పవార్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు భోజనానికి ముందు, తర్వాత చేతులను శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సంతోస్, హాస్టల్ ప్రిన్సిపాల్ స్వప్న, వార్డెన్ సావిత్రి, ఆశ కార్యకర్త కమలాబాయి, తదితరులు పాల్గొన్నారు.